

## ఈ.కే.పేట తండాలో వీధి దీపాల ఏర్పాటు



**దశ నడిగూడెం :** ఈ.కే.పేట తండాలో గ్రామ ప్రజల సౌకర్యం మరియు భద్రతను దృష్టిలో ఉంచుకుని వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమం నిర్వహించబడింది. రాత్రి వేళల్లో గ్రామ ప్రజలు ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేందుకు ఈ దీపాలు ఉపయోగపడనున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి (వెంకట రమణ), ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, వార్డు సభ్యులు ధారావత్ అమ్రు, మాధర్, కౌసల్యతో పాటు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గం మాట్లాడుతూ, గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వీధి దీపాల ఏర్పాటు వల్ల గ్రామంలో భద్రత మెరుగుపడి, రాత్రి సమయంలో ప్రమాదాలు తగ్గుతాయని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బుద్ధవనం సందర్శించిన వియత్నాం బౌద్ధ భిక్షువులు



**దశ, నల్లగొండ:** వియత్నాం దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు బౌద్ధ బిక్షునీలు బుధవారం బుద్ధవనాన్ని సందర్శించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని బౌద్ధ అధ్యయన కేంద్రంలో పరిశోధన చేస్తున్న వియత్నాం బౌద్ధ భిక్షువులు మరియు భిక్షునీలు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నాగార్జున కొండ మహాస్తూపాన్ని అలాగే మ్యూజియం లోని చారిత్రక శిల్పాలను సందర్శించిన అనంతరం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్రలు స్వాగతం పలికి బుద్ధవనం విశేషాలని వివరించారు. త్రీరత్న, దాతు పూజ నిర్వహించిన అనంతరం మహా స్తూపం సమావేశ మందిరంలో లఘు చిత్రాన్ని వీక్షించారు. వీరికి బుద్ధ వనం వివరాలు తెలియచేసే బ్రోచర్లను అందజేశారు.

## శ్రీ రాగా స్కూల్ లో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని మేదరబస్తిలో ఉన్న శ్రీ రాగా ప్లే అండ్ హై స్కూల్‌లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల కాస్ట్యూమ్స్‌తో సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కేక్ కట్టింగ్ నృత్యాలు పాటలు స్కూల్ స్టాఫ్ కు నిర్వహించిన ఫన్నీ గేమ్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మల్లారపు వర ప్రసాద్, మల్లారపు కవిత విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేశ్వర రావు, రాంబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ క్యాలండర్ ను ఆవిష్కరించిన ఎంఈవో రవికుమార్



**దశ, మహబూబాబాద్:** 2026సంవత్సర చిన్నగూడూరు మండల క్యాలండర్ ను మండల విద్యాధికారి రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు జి,వెంకట్రాం నర్సయ్య,కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని అన్నారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని,ఉపాధ్యాయుల వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ లి ఉన్న ఐదు డి. ఎ. లను చెల్లించాలని హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు, పాఠశాలలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు

❖ *మంత్రి దామోదర్ రాజనర్సింహ*



**దశ, అందోల్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నూతన సంవత్సర (2026) శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేసి, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు.

**ఎన్‌సీడీలపై ఫోకస్**

2026లో నాన్ కమ్యునికెబుల్ డిసీజెస్ నివారణ(ప్రివేన్షన్), నియంత్రణ(కంట్రోల్), చికిత్స(ట్రీట్మెంట్), పాలియేటివ్ కేర్‌పై(పెల్లిటివ్) మరింత ఫోకస్ చేస్తామని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే ఎన్‌సీడీసీ క్లినిక్స్, డే కేర్ కేన్సర్ క్లినిక్స్ ద్వారా గ్రామాల సమీపంలోకి వైద్య సేవలను తీసుకెళ్లామని మంత్రి గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్‌ను విస్తృతం చేస్తున్నామని, 2026లో రాష్ట్రవ్యాప్తంగా వందకుపైగా క్రిటికల్ కేర్ బ్లాక్స్, ట్రామా కేర్ సెంటర్లు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి తెలిపారు. పది నిమిషాల్లోనే ఘటన స్థలానికి చేరుకుని వైద్య సేవలు ప్రారంభించేలా "108 అంబులెన్స్" సర్వీసెస్‌ను ఎక్స్‌పాండ్ చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

## నారాయణ షాపింగ్ మాల్ లో కొనుగోలు..
# జోగిపేట వాసికి కారు సొంతం



**దశ అందోల్:** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పరధి జోగిపేట పట్టణంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణ కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ పక్కనగల సురేందర్ గౌడ్ బిల్డింగ్ ఆవరణలో నారాయణఖేడ్ పట్టణానికి చెందిన అన్నదమ్ములు నారాయణ షాపింగ్ మాల్ ను అక్టోబర్ 22వ తేదీన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారు. షాపింగ్ మాల్ లో ప్రారంభోత్సవం నుండి డిసెంబర్ 30వ తేదీ వరకు కొనుగోలు చేసిన కస్టమర్ల నుండి కొనుగోలు కూపన్లను వారు వచ్చిన డ్రాలో వేయించారు. బుధవారం 31వ తేదీ డిసెంబర్ 2025న మధ్యాహ్నం 1:30 గంటలకు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగర్, డాన్సర్ సుష్మ భూపతి, ఇన్స్టాగ్రామ్ యూట్యూబర్ జగదీశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నారాయణి షాపింగ్ మాల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఈ లక్కీ డ్రా కారులో భాగంగా.. లక్కీ డ్రా బాక్స్ లో నుండి ఒక చీటీ తీశారు. జోగిపేట పట్టణానికి చెందిన గంజి పల్లవి శివకుమార్ లకు ఈ లక్కీ డ్రాలో కారు వారి సొంతమైంది.



## కర్ల రాజేష్ మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

❖ *కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ.*

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** కోదాడలో దళితుడు మాదిగ కులానికి చెందిన కర్ల రాజేష్ మృతి పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. కర్ల రాజేష్ మృతి కి కారణమయిన చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయం నందు కలిసి కర్ల రాజేష్ మృతికి కారణమయిన చిలుకూరు ఎస్సై పై చర్యలు చేపట్టాలని, రాజేష్ మృత దేహానికి రిపోస్ట్ మార్టం చేయాలని చేయాలని కోరుతూ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు మృతుడి కుటుంబ సభ్యులతో కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు.

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ చిలుకూరు ఎస్సై ని కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. మృతికి కారకుడైన చిలుకూరు ఎస్సైగా పనిచేసిన సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయాలని, కారకులైన సిఐ,డిఎస్పీ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోస్టుమార్టం చేసిన వారు వీడియో తీసిన వారు అగ్రకులానికి చెందిన వారేనని మండిపడ్డారు. జనవరి నెల 10 వ తేదిన కోదాడ లో కర్ల రాజేష్ సంతాపసభ నిర్వహించి, రాష్ట్ర వ్యాప్తంగా దళిత సంఘాలు, సామాజిక న్యాయం కోరే ప్రజాసంఘాలతో తమ పోరాటం ఉదృతం చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ బచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు మాదిగ, సమన్వయకర్త చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఐలు క్యాలెండర్ ఆవిష్కరణ




**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర వాల్ కేలండర్ ను బుధవారం కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. గత నాలుగు సంవత్సరాలనుండి ఐలు కోర్టు కేలండర్ తీసుకురావటం అభినందనీయమని అయన అన్నారు. కేలండర్ ఆవిష్కరణ అనంతరం ఐలు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, రెండవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ రవి కుమార్, మణుగూరు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సూరెడ్డి, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, ఐలు జిల్లా అధ్యక్షులు యమ్.వీ. ప్రసాదరావు, ఐలు రాష్ట్ర కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు, కటికం పుల్లయ్య, మీసాల వెంకటేశ్వర్లు, ఐలు మహిళా వింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద, జి.కే.అన్నపూర్ణ, కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్సులు రావిలాల రామా రావు, కిలారు పురుషోత్తం రావు, కోర్టు కమిటీ నాయకులు దుంద్రు రమేష్, నంబూరి రామకృష్ణ, దూదిపాల రవి కుమార్, తెల్లబోయిన రమేష్, ఉప్పు అరుణ్, పగిడిపల్లి రవి, దేశబోయిన రాజేందర్, అభిషేక్ కోర్సా పాపారావు, మణుగూరు కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్సులు పోశం భాస్కర్, రామ్మోహన్, భద్రాచలం కోర్టు కమిటీ అధ్యక్షుడు బండారు అరుణ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**దశ, నడిగూడెం :** శ్రీ సాయి పబ్లిక్ స్కూల్లో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ 2026 ఆకారంలో విద్యార్థులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో నూతన సంవత్సరంలో విద్యార్థిని విద్యార్థులు కొత్త ఉషస్సులతో కొంగొత్త లక్ష్యాలతో భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకొని పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని పాఠశాల ప్రిన్సిపల్ బుస సులోచన కరస్పాండెంట్ బుస్సా మహేష్ కోరారు. అనంతరం విద్యార్థులు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కోశారు. ప్రతి తరగతిలో విద్యార్థులు కేకులు పంచుకొని పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరాజ్, రాంబాబు, సైదులు, లక్ష్మీ, భవాని, మల్లికా ,రజియా, సాజిదా, వీర కుమారి ,జ్యోతి, నిశిత, నాగమణి ,విజయ, స్వప్న పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవీవిరమణ చరిత్రలో
# మైల్ రాయిగా నిలిచిపోతుంది

❖ *సూర్యాపేట ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్*



**దశ, సూర్యాపేట ప్రతినిధి:** ప్రతి ఉద్యోగికి పదవి విరమణ చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుంది అని ఎంఈఓ శేష గాని శ్రీనివాస్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వల్లెం శేఖర్ పదవి విరమణ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. వల్లెం శేఖర్ ఉపాధ్యాయుడిగా 28 ఏళ్లు విద్యయే వృత్తిగా భావించి విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. తనకు ఉపాధ్యాయులు అంటే ఎంతో అభిమానం అని ఇలాంటి వృత్తి లో రాణించడం ఆ ఉపాధ్యాయుడు చేసుకున్న అదృష్టమన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణిస్తూ సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సమాజంలో అందరికంటే ఉపాధ్యాయుడికి తగిన గౌరవం లభిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మానవతా విలువలు పెంపొందించాలని కోరారు. మరి ముఖ్యంగా ప్రతి తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించి ఉన్నంత విద్యను అభ్యసించేలా ఉండాలని కోరారు. నేటి సమాజంలో విద్యయే పిల్లలకు సరైన ఆస్తి అని విద్యార్థులు తల్లిదండ్రులకు సూచించారు. విద్యతోనే మనిషికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు వల్లెం శేఖర్ ను పూలమాల శాలవుతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగెళ్ల జితేందర్ రెడ్డి, రూప కళాదేవి, శివశంకర్, పుష్పారాణి, బషీర్, రమేష్, వల్లం శ్రీధర్, ప్రసాద్, జ్యోతి, స్వప్న, రమణ, పుష్పారాణి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి భవనాలకు నిధులు మంజూరు



**దశ, ఎల్లారెడ్డిపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలలో అంగన్వాడి భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయని బుధవారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాచర్ల బొప్పాపూర్ లో రెండు అంగన్వాడీ భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. రాచర్ల గొల్లపల్లిలో రెండు భవనాలు నిర్మాణం అవుతుండగా మరొకటి బుధవారం స్థానిక సర్పంచ్ తో కలిసి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగం భూమి పూజ చేయడం జరిగిందన్నారు.అలాగే అల్మాస్పూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ నాగెల్లి వెంకటరెడ్డి తో పాటు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎస్కే సాబేరా బేగంతో కలిసి భూమి పూజ చేశామన్నారు.అలాగే రాజన్నపేట,ఎల్లారెడ్డిపేట లో అంగన్వాడి భవనాల నిర్మాణాలు ఇంకా ప్రారంభం కాలేదన్నారు. త్వరితగతిన ఈ భవన నిర్మాణాలు పూర్తయినట్లయితే ఇంకా ఎక్కడ అంగన్వాడి భవనం అవసరం ఉన్న తక్షణం మంజూరు చేయడానికి జిల్లా కలెక్టర్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఎలాంటి అభివృద్ధి పనికైనా నిధులను మంజూరు చేస్తామని అన్నారు. ఒక వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు.



# ప్రభుత్వ ఐటిఐ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి గడ్డం వివేక్



❖ హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు ఎమ్మెల్యే మందుల సామేలు

**దశ, అడ్డగుడూర్:** తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూర్ మండల కేంద్రంలో నిరుద్యోగ యువతకు సాంకేతిక శిక్షణ చేరువ చేసే లక్ష్యంతో నూతనంగా మంజూరైన ప్రభుత్వ ఐటిఐ (ITI) భవన నిర్మాణానికి బుధవారం రాష్ట్ర కార్మిక, గనులు & భూగర్భ వనరుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శంఖుస్థాపన చేశారు.

**నిరుద్యోగ యువతకు వరం: మంత్రి వివేక్**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఐటిఐని మంజూరు చేసిందని తెలిపారు. నాణ్యమైన శిక్షణ ద్వారా యువత స్వయం ఉపాధి పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కోరిక మేరకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

**అభివృద్ధిలో తుంగతుర్తి ముందంజ: ఎమ్మెల్యే మందుల సామేలు**

ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ, అడ్డగుడూర్ ప్రాంతంలో ఐటిఐ ఏర్పాటు చేయడం ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గ సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ & ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రముఖ నాయకులు బత్తుల లక్ష్మ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 2026 డైరీ,కాలమాలని ఆవిష్కరణ

**దశ,తుంగతుర్తి :** తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానికమండల విద్యావనరుల కేంద్రం తుంగతుర్తి ఆవరణలో ఉప కోశాధికారి బోడ లక్ష్మి గారి చేతుల మీదుగా 2026 సంవత్సర డైరీ, కాలమానినీ, అధ్యాపకదర్శిని,వాల్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని శుభాకాంక్షలు తెలియజేశారు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని అన్నారు జిల్లా కార్యదర్శి మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ.... డైరీలో ఉపాధ్యాయ సర్వీసు నిబంధనలు మరియు ప్రభుత్వ జీవోల గురించి ఈ హ్యాండ్‌బుక్‌లో వివరణాత్మక విద్యా సంబంధిత పూర్తి సమాచారం ఉంటుందని అలాగే రాష్ట్రప్రభుత్వం పెండింగ్లో ఉన్నడి ఏ లను వెంటనేవిడుదల చేయాలని,నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, తక్షణమే పి ఆర్ సి రిపోర్ట్ తెప్పించుకొని ఫిట్మెంట్ ప్రకటించాలని, ప్రభుత్వ పాఠశాలల, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం యుటిఎఫ్ రాజులేని పోరాటం చేస్తుందని అన్నారు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓరుగంటి అంతయ్య, జోగునూరి దేవరాజ్ మాట్లాడుతూఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ ఎప్పుడూ ముందంజలో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు భీవనపల్లి శ్రీనివాస్, కోశాధికారి పాలవెల్లి ప్రేమయ్య, కార్యదర్శులు గొడిశాల శాంత,జీడి అనిల్ కుమార్, బరిగల నవీన్ కుమార్, కొమ్ము గణేష్, కల్లట్లపల్లి ఉప్పలయ్య, ఎండి హబీబ్, ఆడిట్ కమిటీ సభ్యులు వయ్య సురేష్, రిటైర్డ్ ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య,కుంచంసుందరయ్య,పులి వీరభద్రయ్య,గుండెపురి విజయ్,ధరావత్ బాలాజీ,గుగులోతు దేవాలు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

❖ సర్పంచ్ చిలుకల మంజుల



**దశ, తుంగతుర్తి;** ప్రతి ఒక్కరూస్వయం ఉపాధి ఎంచుకొని ముందుకు సాగాలని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, సర్పంచి చిలుకల మంజుల వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామం పెద్దమ్మ తల్లి గుడి దగ్గర అనేబోయినఉపేందర్ నిర్వహించినచికెన్ సెంటర్ ను ప్రారంభించి మాట్లాడారు. ఖాళీగా ఉండకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని వ్యాపార రంగంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్అన్నెబోయిన శ్రీకాంత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొండసోమయ్య, మహంకాళి వెంకన్న, గుణగంటి నగేష్, సామకూరి శ్రీను, యువజన నాయకుడు కొండ సాయి, అందే పరసి, చింతకుంట్ల పరిషి, మల్లయ్య, బొమ్మగాని రవి, అన్నెబోయిన శోభన్, రాజేష్, సాయికుమార్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో రక్తదానం చేసిన యువకుడు



**దశ, ఎల్లారెడ్డిపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ఎండి సల్మాన్ అనే యువకుడు ఓ పాజిటివ్ రక్తాన్ని ఓ పేషెంట్ కు అవసర పడగా సిరిసిల్ల ఏరియా ఆసుపత్రిలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా సల్మాన్ మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణదానమని తెలిపారు.రక్తదానం చేసిన సల్మాన్ ను ప్రముఖ ఎన్నారై రాదారపు సత్యం,మాజీ ఉప సర్పంచ్ దంపతులు ఒగ్గు రజిత బాలరాజు యాదవ్, మిత్రులు పెద్దవేణి భాస్కర్ యాదవ్, మానుక సురేష్ యాదవ్, మందాటి లక్ష్మణ్ యాదవ్, తీగల రాకేష్ గౌడ్ లు అభినందించారు.




# విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని అందించాలి

❖ జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** తనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే అధికారులు ఇతరులు బొకేలు శాలువాలు తీసుకురాకుండా విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలందరికీ కలెక్టర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం ఆనందం శాంతి సమృద్ధి తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

# నూతన అంగన్వాడీ కేంద్రానికి భూమి పూజ

**దశ, ఎల్లారెడ్డిపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన అంగన్వాడీ కేంద్రానికి గ్రామ సర్పంచ్ నాగెల్లి వెంకట్ రెడ్డి, పాలకవర్గం,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు కలిసి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మన గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని మంజూరు కావడనికి సహకరించిన నాయకులు అందరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు దొమ్మటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బొప్పాపూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ ఎస్కే గౌస్ సబెర బేగం, ఐసీడీఎఫ్ సూపర్ఇండెంట్ గుమ్మడి కళావతి, గ్రామ ఉపసర్పంచ్ కొర్రి అనిల్, వార్డు సభ్యులు మరోజు దేవేంద్ర, సిరిసిల్ల సురేష్, లింగంపల్లి సత్తయ్య, పసుల పావని,బడే రమేష్ ,గట్ల మహిపాల్,బద్దుల శ్రావణి, వుచ్చిడి పవన్ రెడ్డి,నేరెళ్ల లత,సెక్రటరీ భూక్యా సంజీవ్, అంగన్వాడీ టీచర్లు బైకవేణి వాణి,ఉచ్చిడి కిరణ్మయి, పాఠశాల బృందం, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు సొనవేని రాజయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మెండే శ్రీనివాస్, గ్రామస్తులు అంజరెడ్డి,ఉచ్చిడి సురేందర్ రెడ్డి,ఉచ్చిడి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతోసత్కరించి పుష్ప గుచ్చం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో రైతులకు మహర్దశ పట్టేలా ప్రజా ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలు విజయవంతం కావాలని మంత్రి తుమ్మల ఆకాంక్షించారు.

# పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

❖ జిల్లా,రాష్ట్ర కమీటీ అధ్యక్షులకు ఫిర్యాదు.

**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ లకు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఫిర్యాదు చేశారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఏఏ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినారో వారిపేర్లను లిఖిత పూర్వకంగా ఆయన ఫిర్యాదు చేశారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ కు, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి, ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ లకు పిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల కు వ్యతిరేకంగా పనిచేసిన నాయకుల పై తీవ్ర ఆరోపణలు రావడం తీవ్ర ఒత్తిడి పెరగడంతో మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ చర్యలకు ఉపక్రమించింది.రాష్ట్ర జిల్లా బాధ్యులు ఈ పిర్యాదులను సిరియస్ గా పరిగణలోకి తీసుకొని పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిని సస్పెండ్ చేయాలనే నిర్ణయంతో ఉందని తెలుస్తోంది.

# రాచర్ల గొల్లపల్లిలో అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ



**దశ, ఎల్లారెడ్డిపేట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో ఈజిఎస్ నిధులతో నిర్మించనున్న అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ మణెమ్మ, ఏ ఎంసి చైర్మన్ షేక్ సాభేరా బేగం తో కలిసి బుధవారం భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పొన్నాల మణమ్మ, వార్డు సభ్యులు సతీష్,గొర్రె మల్లేష్, సంగీత, పద్మ,రామచంద్రం, జ్యోతి, పరశురాములు,హరీష్,లావణ్య, దేవరాజు,పావని,వివిధ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్,నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..

**దశ, ఓయూ:** యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, పార్ట్ టైం టీచర్స్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఓయూ ఉద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు తమకు న్యాయం చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు పరుశురాం, విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్,నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో యూనివర్సిటీ ఉద్యోగుల విషయంలో ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ బోధన



మరియు బోధనేతర ఉద్యోగుల జేఏసీ. సభ్యులు డాక్టర్ పరశురాం, డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి, డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి, ఎస్ఎల్ పద్మ, ప్రదీప్, డాక్టర్ ఆర్. రవికుమార్, డాక్టర్ ఓ కృష్ణయ్య, డాక్టర్ మోహన్,డాక్టర్ అశోక్ డాక్టర్ విష్ణు భూపతి,డాక్టర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కీసర శ్రద్ధ స్ఫూర్తి కళాశాలల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


❖ ముఖ్య అతిధులుగా పాల్గొన్న కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ

**దశ, ఓయూ:** కీసర మండల కేంద్రంలోని శ్రద్ధ మరియు స్ఫూర్తి కళాశాలల 2026 నూతన సంవత్సర క్యాలెండర్ కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రే గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవల చేతుల మీదుగా ఆవిష్కృతమైంది. బుధవారం నాడు శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎం.డి మదార్ ఆహ్వానం మేరకు కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో కీసర శ్రద్ధ ఇంటర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలలు ఓ మార్క్ సాధించిందని పేర్కొన్నారు. క్యాలెండర్




ఆవిష్కరణ కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో జరుగడంతో విద్యార్థుల కరచరనాలతో ఓ సందడి నెలకొంది. కార్యక్రమంలో రిపోర్టర్ తుడుం బాలకృష్ణ, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# మహంకాళి ప్రణీత్ కు డాక్టరేట్ ప్రధానం



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** స్టార్టప్ శిక్ష ఫౌండేషన్ డైరెక్టర్ల బోర్డు కౌన్సిల్ నిర్వాహకుల సిఫారసు మేరకు జిల్లా కేంద్రానికి చెందిన మహంకాళి ప్రణీత్ కు గౌరవ డాక్టరేట్ ను స్టార్టఫ్ శిక్ష ఫౌండేషన్ ప్రధానం చేసింది. ఆ ఫౌండేషన్ యొక్క సామాజిక కార్యకర్త కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసినందుకు గౌరవ డాక్టరేట్ అందుకున్నట్లు ఆయన బుధవారం తెలిపారు. సామాజిక సేవలో తానందించిన సేవలకు గుర్తింపు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. గౌరవ డాక్టరేట్ అందుకోవడంతో సమాజ సేవ పట్ల తన బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. తెలంగాణ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తో పాటు పలువురు ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు.

Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.